
అల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్‌కు..


ఎమ్మెల్యే కృష్ణారావుకు..


కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సబిహా బేగం


ఎమ్మెల్యే గాంధీకి స్వీటు తినిపిస్తూ..


ఎమ్మెల్యే కృష్ణారావుకు రాఖీ కడుతున్న సోదరి రమాదేవి


ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సబిహా బేగం


ఎమ్మెల్యే కృష్ణారావుతో పారిశుద్ధ్య కార్మికులు

ఘనంగా రక్షాబంధన్

ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు రాఖీలు కట్టిన మహిళలు

కూకట్‌పల్లి నియోజకవర్గవ్యాప్తంగా సోమవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పార్టీల నాయకులకు సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని పేర్కొన్నారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో యేటా శ్రావణమాసం పౌర్ణమి రోజు జరుపుకునే ఈ పండుగ, భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని తెలిపారు.

– కూకట్‌పల్లి/ఓల్డ్‌బోయిన్‌పల్లి


బాలానగర్ సీఐ నవీన్‌కుమార్, ఎస్‌ఐలకు రాఖీలు కట్టిన మహిళా పోలీసులు


టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్‌కు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క


శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన సోదరీమణులు


బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ రోజాదేవి


కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి, నాయకుడు వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన సోదరీమణులు


టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీరంగంకు రాఖీ కడుతూ..


కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డికి..


రాఖీ కట్టిన మహిళలతో కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్


ఎమ్మెల్యే కృష్ణారావుకు రాఖీలు కడుతున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మహిళలు

పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ


ఉపకార వేతనాలు అందించిన కామాక్షి బ్రాహ్మణ సంఘం నాయకులు

అల్విన్‌కాలనీ: నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట శాఖ వారు అండగా నిలిచారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని సంఘ కార్యాలయంలో దాతల తోడ్పాటుతో రూ. 6 లక్షల ఉపకార వేతనాలను 32 మంది విద్యార్థులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు రాళ్లపల్లి కరుణాకర్ మాట్లాడుతూ చదువులో ప్రతిభను కనబరుస్తున్న నిరుపేద విద్యార్థులకు ఫీజులు, పై చదువుల కోసం దాతల సహకారంతో ఉపకార వేతనాలను అందించామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చుండూరు విజయసారథి, సుధాకర్, పొరానంది శంకర్, భువనేశ్వరి, రమణి, లక్ష్మీనారాయణ, రాజయ్య, రామారావు, మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా సతీశ్ అరోరా జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న మిత్రులు, నాయకులు, కార్యకర్తలు


పండ్లు పంపిణీ చేస్తున్న మిత్రులు, నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ కోఆర్డినేటర్ సతీశ్ అరోరా జన్మదిన వేడుకలను సోమవారం ఆయన మిత్రులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శివానంద రిహాబిలేషన్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో శివానంద రిహాబిలేషన్ సెంటర్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు, పవన్, వెంకటేశ్, మురళి, శరత్, శ్యాం, శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి, సత్యప్రకాశ్, చిన్న ప్రకాశ్, నాగేశ్వరరావు, వంశీ, లక్ష్మణ్, పాతూరు గోపి, రాజేశ్, సాయి, సుభాష్ గౌడ్, రవీందర్‌రెడ్డి, పృథ్వీరాజ్, రమేశ్ చౌదరి, రావెల్, మోజెస్, దినేశ్, ప్రభాకర్, వెంకటరెడ్డి, నాని, దేవా తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలకు ప్రాముఖ్యత ఇవ్వాలి

'మనూ' వీసీ సయ్యద్ ఐనుల్ హసన్

రాయదుర్గం: భాషా అధ్యయనాలను అభివృద్ధి చేయడంలో పరిశోధనలకు ప్రాముఖ్యత ఇవ్వాలని మనూ వీసీ ప్రొ.సయ్యద్ ఐనుల్ హసన్ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలో ఉర్దూ కల్చర్ స్టడీస్ సెంటర్ (సీయూసీఎస్) ఆధ్వర్యంలో 'భాషలలో పరిశోధనా పద్ధతి'పై ఒకవారం పాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లు భాషా రంగంలోని అవసరాలను పరిశోధక విద్యార్థుల అవసరాలను తీరుస్తాయన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్ అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను పెంపొందించడంలో పరిశోధనలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. పరిశోధనా పద్ధతుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు అజీజ్‌బాను, సిద్దిఖీమహ్మద్ మహమూద్, మహ్మద్ నసీముద్దీన్‌ఫారిస్, డాక్టర్ ఎండి షబ్బీర్‌అలీ ప్రసంగించారు.

జాతీయ సెమినార్ ప్రారంభం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు రియల్ ఇంటెలిజెన్స్‌ని కూడా ఉపయోగించాలని ఉర్దూ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ సూచించారు. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ శాస్త్ర విభాగం, నింబస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ ఎనేబుల్ డిజిటల్ లైబ్రరీస్- ట్రాన్స్‌ఫార్మింగ్ యాక్సిస్ అండ్ డిస్కవరీ అనే అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యాబోధనకు సాంకేతికతను జోడిస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందన్నారు.

తెలంగాణ స్మృతివనం ఏర్పాటుకు చొరవ చూపండి

బంజారాహిల్స్: తెలంగాణ లిబరేషన్ స్మృతివనాన్ని 100 ఎకరాల్లో ఏర్పాటయ్యేలా చొరవ చూపాలంటూ 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్–12లోని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నివాసంలో సమితి అధ్యక్షుడు మేచినేని కిషన్‌రావు, సెక్రటరీ జనరల్ దుశర్ల సుదర్శన్‌రావులు కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తాము ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు వినతిపత్రాలను అందజేయడం జరిగిందని వివరించారు. స్మృతివనం ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు.

వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

శేరిలింగంపల్లి: శ్రావణమాస బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి లింగంపల్లిలో ఫలహారం బండి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు.యువకుల కేరింతలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, కళాకారుల నృత్యాలతో ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రాజ్ ముదిరాజ్, అనిరుధ్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, రవియాదవ్, పాండు ముదిరాజ్, సురేష్, రేవంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీఈటీ ద్వారా 'మనూ'లో ప్రవేశాలు

రాయదుర్గం: మనూలో నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎన్‌సీఈటీ)లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రవేశాలను కల్పిస్తామని 'మనూ' డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వనజ సోమవారం తెలిపారు. ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. బీఎడ్(సెకండరీ) బీఎస్సీ బీఎడ్(ద్వితీయ) బీకామ్ బీఈడీ(సెకండరీ) కోర్సులకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు. అభ్యర్థులు ఆగస్టు 25వ తేదీ వరకు అడ్మిషన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

బీరప్ప ఆలయంలో బోనాల సందడి

దుండిగల్: దుండిగల్‌లోని శ్రీకామరాతి మహంకాళి సహిత బీరప్పస్వామి ఆలయంలో సోమవారం శ్రావణమాస బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివసత్తుల పునకాలు.. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలి

ఏఐఓబీసీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్

రాయదుర్గం: రిజర్వేషన్ లేకుండా లాటరల్ ఎంట్రీ రిక్రూట్‌మెంట్ రాజ్యాంగ హక్కుల ఉల్లంఘననేనని అఖిల భారత ఓబీసీ విద్యార్థుల సంఘం (ఏఐఓబీసీఎస్‌ఏ) జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. సోమవారం గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ వద్ద ఆయన మాట్లాడుతూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 45 ఉద్యోగాల కోసం జాయింట్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, డైరెక్టర్ స్థాయిలో నేరుగా లాటరల్ ఎంట్రీ ద్వారా నియమించడాన్ని తీవ్రంగా ఏఐఓబీసీఎస్‌ఏ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ నియామకాలలో రిజర్వేషన్ నిబంధనలు లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఈ 45 పోస్టులలో దళితులు, ఓబీసీలు, ఆదివాసి వర్గాల నుంచి ఎంపిక చేసేవారని గుర్తు చేశారు. ప్రభుత్వం దీన్ని పరిశీలించి, లేటరల్ ఎంట్రీ నియామకాల్లో రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం


డీసీపీ కోటిరెడ్డికి సీసీ కెమెరాల ఎక్యూప్‌మెంట్‌ను అందజేసిన ఐజాంట్ పరిశ్రమ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్: కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. ధూలపల్లి పారిశ్రామికవాడకు చెందిన ఐజాంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్స్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో కమ్యూనిటీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సోమవారం రూ.10 లక్షల విలువైన కెమెరాలు, ఉపకరణాలను డీసీపీ కోటిరెడ్డికి పరిశ్రమ సీఎండీ రుద్రరాజు వర్మ, సౌమ్య రుద్రరాజు అందజేశారు. స్థానికంగా భద్రతా చర్యలను పరిరక్షించేందుకు ఉపకరించే సీసీ కెమెరాలు అందించడంపై డీసీపీ హర్షం వ్యక్తం చేశారు. పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

'అక్రమ నిర్మాణాలను తొలగించాలి'


ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న నిజాంపేట్ బీజేపీ నాయకులు

నిజాంపేట్: చెరువుల ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి చేపటిన నిర్మాణాలను తొలగించడంలో అధికారులు కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయడం లేదని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీశ్ ఆరోపించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాచుపల్లి కోమటికుంట చెరువు ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి వాసవీ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం చేపడుతున్న 8, 9 బ్లాక్‌లు బఫర్ జోన్‌లోకి రావడంతో అప్పట్లోనే పోలీస్ కేసు నమోదైందన్నారు. మున్సిపల్ కమిషనర్ సైతం సదరు బ్లాక్‌ల నిర్మాణం చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేశారన్నారు. అయినా హెచ్‌ఎండీఏ అధికారులు ఆఘమేగాల మీద మళ్లీ 8, 9 బ్లాక్‌ల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికారుల నిర్ణయంతో కోమటి చెరువు రూపు రేఖలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, సమగ్ర విచారణ చేపట్టి చెరువును పరిరక్షించాలని కలెక్టర్‌ను కోరామన్నారు. అదేవిధంగా బాచుపల్లి రెయిన్‌బో కాలనీలో 3328 గజాల స్థలాన్ని పార్కు కోసం అప్పటి కమిషనర్ గోపీ నోటిఫై చేశారని, అయితే కొందరు ప్రైవేట్ వ్యక్తులు సదరు స్థలం విషయంలో కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి పార్కులో నిర్మాణాలు తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. ఆయన వెంట నాయకులు అరుణ్ రావు, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

నేడు అధ్యక్షుడి, సభ్యుల ప్రమాణ స్వీకారం

మోతీనగర్: శ్రీ వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బొల్లు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు ఈ నెల 20 వ తేదీన (నేడు) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శ్రీ వివేకానందనగర్ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం హాజరు కానున్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంకు సన్మానం


ఎమ్మెల్సీ కోదండరాంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు భాషా పండితుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. స్పందించిన కోదండరాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి వీఎస్ఎస్ శర్మ, రాష్ట్ర బాధ్యులు ఘణపురం దేవేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రాఫర్‌కు సన్మానం

సాక్షి, సిటీబ్యూరో: ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఎంపికైన పౌరసంబంధాల సమాచార శాఖ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఫొటో గ్రాఫర్ కిశోర్‌బాబును రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు శాలువా, మోమెంటోతో సత్కరించారు. సోమవారం నగరంలోని బేగంపేట్ గ్రీన్ పార్క్ హోటల్‌లో ఆయనకు ప్రశంసా ప్రతంతోపాటు నగదును అందజేశారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఉత్తమ ఫొటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ అధికారులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఅండ్ పీఆర్ జిల్లా అధికారి నాగాంజలి, ఇన్‌చార్జ్ డీపీఆర్‌ఓ స్వర్ణలత జిల్లా పౌరసంబంధాల సమాచార శాఖ ఫొటో గ్రాఫర్ కిశోర్‌బాబును అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


లబ్ధిదారుడికి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

అల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన రూ. 1. 20 లక్షల విలువైన చెక్కులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్విన్‌కాలనీ డివిజన్, ఎల్లమ్మబండకు చెందిన సంజీవకుమార్‌కు రూ. 60 వేలు, మహంకాళి నగర్‌కు చెందిన నాగేశ్‌కు రూ. 60 వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరైందన్నారు. కార్యక్రమంలో నాయకుడు చిన్నోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివరామాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

మోతీనగర్: కబీర్‌నగర్, మోతీనగర్ ఎక్స్‌టెన్షన్, అవంతినగర్ తోటలోని శ్రీ శివరామాంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 20న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 75 ఏళ్లకు పైగా పూజలు అందుకుంటున్న క్షేత్ర పాలకుడు అయిన దాసాంజనేయ స్వామి వారికి కార్యసిద్ధి కోసం తేనెతో అభిషేకం చేయనున్నారు. అదేవిధంగా వల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి ఉదయం 8.340 గంటలకు పంచామృతాభిషేకం, మంగళహారతి కాలసర్పదోషం, నాగదోషం, కుజ దోషం నివృత్తి కోసం వివాహం కోసం, సంతానం కోసం సుబ్రహ్మణ్య స్వామివారికి అభిషేకాలు నిర్వహించనున్నారు. పూర్తి వివరాలకు అర్చకులు రామాచార్యులు 8977077014 నంబర్‌లో సంప్రదించగలరు.

ప్రత్యేక పూజలు, హోమాలు

రాయదుర్గం: శ్రావణ పౌర్ణమి, రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి శివసాయిక్షేత్రంలో ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు.అన్నపూర్ణాదేవికి పూజలు, అభిషేకాలు, అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం గణపతి, అష్టలక్ష్మీ,, లలి తా అష్టోత్తర హోమం, శ్రీసూక్త, దుర్గా, రుద్ర, నవగ్రహ హోమాలను వైభవంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వా సిరెడ్డి పార్వతి, భక్తులు పాల్గొని దేవతా మూర్తుల ను దర్శించుకున్నారు.

రాజరాజేశ్వరీమాతకు వెండి చీర అలంకరణ

బంజారాహిల్స్: శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఫిలింనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి వెండితో తయారు చేసిన చీరను అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి వేకువజామునే పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సుభాష్‌నగర్: ఫీడర్ లైన్ల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 20న (నేడు) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గాజులరామారం ఏఈ చైతన్య భార్గవ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ మెట్‌కానిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవెన్ ఎన్‌క్లేవ్, ఆదర్శనగర్, దేవభూమినగర్, బాలాజీ లేఅవుట్, చిత్తామ్మదేవి ఆలయం, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు మెట్‌కానిగూడ, కృష్ణ మహాలక్ష్మీనగర్, శారదా కాలనీ, మోడీ ఎలగెన్స్, స్ప్లెండర్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నిజాంపేట్: హెచ్‌ఎండీఏ రోడ్డు పనుల నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో ఉంటుందని బాచుపల్లి సెక్షన్ ఏఈ శాంతకుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ నిజాంపేట్, ఎస్ఎంఎస్, ఎస్ఎల్‌జీ, మావిల్లాస్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీనివాస లేక్‌వ్యూ, మమత ఆస్పత్రి, శ్రీకర విల్లాస్ నుంచి బాచుపల్లి సిగ్నల్స్ వరకు, మావిల్లాస్ ప్రాంతాల్లో సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.